



నర్సంపేటరూరల్: ఏనుగల్‌తండాలో మాట్లాడుతున్న నామాల సత్యనారాయణ, నర్సంపేట: ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

# పెద్దిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి
- బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి
- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ

నర్సంపేటరూరల్, అక్టోబర్ 28: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నర్సంపేట ఎమ్మెల్యేగా పెద్ది సుదర్శన్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఏనుగల్‌తండా, ముత్యాలమ్మ తండా, రాజుపేటలో శనివారం బీఆర్ఎస్ గ్రామ కమిటీల సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయనతోపాటు పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మచ్చిక నర్సయ్యగౌడ్, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ మోతె జయపాల్‌రెడ్డి మాట్లాడారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ పెద్ది గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. సమావేశాల్లో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు భూక్యా వీరన్న, క్లస్టర్ ఇన్‌చార్జిలు మోతె పద్మనాభ రెడ్డి, కోమాండ్ల గోపాల్‌రెడ్డి, కొడారి రవన్న, కందుల రాజి రెడ్డి, రేకుల భరత్, కట్ల సుదర్శన్‌రెడ్డి, కడారి కుమార స్వామి, మచ్చిక నర్సయ్యగౌడ్, తాళ్లపెల్లి రాంప్రసాద్ పాల్గొన్నారు.



చెన్నారావుపేట: బోజెర్వులో మాట్లాడుతున్న కంది కృష్ణచైతన్య

### కాంగ్రెస్ పార్టీ ఏం చేయలె..

నర్సంపేట: నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఎన్నో అవకాశాలు ఇచ్చినా ఎలాంటి అభివృద్ధి చేయలేదని మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీకిషన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ అన్నారు. నర్సంపేటలోని 13వ వార్డులో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం చేసింది. ముందుగా పెద్ది గెలుపు కోరుతూ రామాలయంలో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని వివరించి కారుగుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాయిడి రవీందర్‌రెడ్డి, నల్లా మనోహర్‌రెడ్డి, డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, కౌన్సిలర్ రుద్రమల్లీశ్వరీ ఓంప్రకాశ్, వాసం కరుణ, సాంబయ్య, బండి రమేశ్, యువరాజు, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు రాయిడి దుష్యంత్ రెడ్డి, పుల్లూరి స్వామిగౌడ్ పాల్గొన్నారు.

### పెద్ది గెలుపునకు కృషి చేద్దాం..

చెన్నారావుపేట: నర్సంపేట డివిజన్‌ను ఎంతో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపునకు అందరం సమన్వయంతో పని చేద్దామని బీఆర్ఎస్ యూత్ మండల కన్వీనర్ కంది కృష్ణచైతన్యరెడ్డి అన్నారు. బోజెర్వులో యువకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత పెద్దికే దక్కిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి కేసీఆర్ నాయకత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ధరావత్ శ్రీను, సీనియర్ నాయకులు పిండి భిక్షపతి, మూడు రమేశ్, కాసాని మహేందర్, యూత్ అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

## నెక్కొండలో 425 మందికి కంటి పరీక్షలు



నేత్ర పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

నెక్కొండ, అక్టోబర్ 28: మండలకేంద్రంలోని రోహిణి దవాఖానలో శనివారం వరంగల్‌లోని శరత్ మ్యాక్స్‌విజన్ సూపర్‌స్పెషాలిటీ వైద్యశాల సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 425 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించారు. 120 మందికి ఆరోగ్యశ్రీలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయాలని నిర్ధారించారు. వారందరికీ శరత్ మ్యాక్స్‌విజన్ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నట్లు రోహిణి దవాఖాన వైద్యుడు జీవీరమణారెడ్డి, నేత్ర వైద్యురాలు సింధూజ తెలిపారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నర్సంపేటరూరల్, అక్టోబర్ 28: మహేశ్వరం గ్రామానికి చెందిన మిషన్ భగీరథ హెల్పర్ బండి మానస ఇటీవల పాముకాటుతో మృతి చెందగా, శనివారం రిటైర్డ్ రెవెన్యూ ఎంప్లాయీస్ సోషల్ సర్వీస్ క్లబ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో పలువురు రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ. 20 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో రిటైర్డ్ తహసీల్దార్లు మార్గం కుమారస్వామి, బండి యాదగిరి, గట్టు ఉప్పలయ్య, కటంగూరి నరసింహారెడ్డి, నెల్లుట్ల అశోక్, జెండా అంబయ్య పాల్గొన్నారు.

## దళితులకు పెద్దపీట వేసింది బీఆర్ఎస్సే..



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్, టీడీఎఫ్ నాయకులు

ఖానాపురం, అక్టోబర్ 28: రాష్ట్రంలోని దళితులకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామీనాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, టీడీఎఫ్ నియోజకవర్గ ఇన్‌చార్జి దబ్బెట శ్రీనివాస్ అన్నారు. మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం తెలంగాణ దళిత ఫెడరేషన్ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. దళితులకు సముచిత స్థానం కల్పించిన కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. నర్సంపేటలో పెద్దికి అధిక మెజార్టీ అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నర్సయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ వేణుకృష్ణ, సోషల్ మీడియా మండల కన్వీనర్ దాసరి రమేశ్, నాయకులు సదర్‌లాల్, బాలూనాయక్, సుమన్, లింగయ్య, అశోక్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలి



చెన్నారావుపేటలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

చెన్నారావుపేట, అక్టోబర్ 28: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని నెక్కొండ సీఐ హథీరాం కోరారు. ఎన్నికల నేపథ్యంలో శనివారం మండల కేంద్రంలో ఎస్సై తోట మహేందర్, ప్రత్యేక పోలీసు బలగాలతో కలిసి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఎన్నికల్లో ఎవరైనా ప్రలోభాలకు గురి చేసినా, భయపెట్టినా వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సీఐ కోరారు.

## అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు

నర్సంపేటరూరల్: గుంటూరుపల్లిలో వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బానోత్ గోజి, బానోత్ భాస్కర్, బానోత్ అనూష, బానోత్ రాంసింగ్, బానోత్ రాజమ్మతోపాటు మరో ఐదుగురికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ సర్కారు చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ మోతె జయపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు భూక్యా వీరన్న, క్లస్టర్ ఇన్‌చార్జిలు మోతె పద్మనాభరెడ్డి, కోమాండ్ల గోపాల్‌రెడ్డి, తాళ్లపెల్లి రాంప్రసాద్, కట్ల సుదర్శన్ రెడ్డి, కడారి కుమారస్వామి, మోటూరి రవి, మచ్చిక నర్సయ్యగౌడ్ పాల్గొన్నారు.



నర్సంపేటరూరల్: బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న సత్యనారాయణ

### అభివృద్ధి ప్రదాతకు అండగా ఉంటాం

నల్లబెల్లి: అభివృద్ధి ప్రదాత పెద్ది సుదర్శన్‌రెడ్డికి అండగా ఉంటామని దళితకాలనీ యువత తేల్చి చెప్పింది. నందిగామకు చెందిన అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు తమ 15 కుటుంబాలతో కలిసి సర్పంచ్ సిద్దూరి రత్నాకర్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరాయి. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు కొలుగూరి కుమార్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్య్రం వచ్చి 75 ఏండ్లు గడిచినా సీమాంధ్ర పాలకులు ఏనాడు దళితుల అభ్యున్నతికి కృషి చేసిన దాఖలాలు లేవన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అనతికాలంలోనే సీఎం కేసీఆర్ దళితుల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు కేటాయించారన్నారు. పథకాలను ఆపాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడాన్ని దళితజాతి ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు కందికొండ రాములు, మాజీ సర్పంచ్ కందకట్ల వెంకటేశ్వర్లు, ఎలబోయిన రాంబాబు, గుగులోత్ సారయ్య, తెలంగాణ ఉద్యమకారుడు నాగంపెల్లి కిరణ్‌కుమార్, జూనూరి అశోక్, కందకట్ల రమేశ్ పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో యువజన సంఘం సభ్యులు ఓరుగంటి రమేశ్, కొలుగూరి అశోక్, శ్రావణ్, కిషన్, బరిగెల కుమార్, సుధాకర్, కొత్తూరి సురేశ్, చింటూ, అక్కపాక చంటి, జాన్‌వెస్లీతోపాటు మరికొందరు ఉన్నారు.



నల్లబెల్లి: యువకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న సర్పంచ్ రత్నాకర్‌రావు